


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శనివారం 27 సెప్టెంబర్ 2025 - పేజీలు 8





## జాతీయ కుటుంబ సహాయ
# పథకంలో లోపాలు

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య**

- లబ్ధిదారులకేది చేయూత..?
- పల్నాడు జిల్లాలో అమలు గాని పరిస్థితి

పల్నాడు జిల్లా గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో జాతీయ కుటుంబ సహాయ పథకం ( ఎన్ఎఫ్ బిఎస్) అమలు కాని కారణంగా వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందటం లేదు. రెవెన్యూ శాఖ నుంచి గ్రామ వార్డు సచివాలయాలకు స్పష్టమైన మార్గదర్శకాలు రానందున, మండల రెవెన్యూ కార్యాలయాల లో అమలుపై శ్రద్ధ లేకపోవడానికి ఈ సమస్యలు ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ.20,000 లు ఆర్థికసహాయం అందించాల్సి ఉంది. జిల్లాలో దరఖాస్తు ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల , అధికారుల అశ్రద్ధ వల్ల లబ్ధిదారులు బాధితులవుతున్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థలు, ప్రజాసంస్థలు డిమాండ్ చేస్తున్నాయి. జాతీయ సామాజిక సహాయ ప్రోగ్రాం లో భాగమైన ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం 1995లో ప్రారంభమైంది. దారిద్ర్య రేఖకు (బీపీల్) కింద ఉన్న కుటుంబాల్లో ప్రధాన ఆదాయకర్త (18-59 సంవత్సరాల మధ్య వయస్సు) మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఒక్కసారి రూ.20,000 సహాయం అందించి ఆర్థిక భరోసా కల్పించడం దీని లక్ష్యంగా ఉంది. .ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం మీసేవా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు కానీ జిల్లా యంత్రాంగం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వలేదు. మరణ శవపత్రం, బీపీల్ కార్డు, ఆధార్ వంటి పత్రాలతో అర్హులు నమోదు చేసుకోవచ్చు.. కానీ పల్నాడు జిల్లాలో 2022లో ఏర్పడిన ఈ కొత్త జిల్లాలో రెవెన్యూ విభాగం నుంచి స్థానిక స్థాయి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందలేమని గ్రామీణ ప్రజలు ఫిర్యాది చేస్తున్నారు. స్థానిక గ్రామాల్లో జరిపిన సర్వేలు, ప్రజాసంస్థల నివేదికల ప్రకారం గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు ఫారమ్‌లు, ప్రక్రియల గురించి అవగాహన లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది. ఉదాహరణకు జిల్లాలోన దాదాపు 2024-25లో 150కి పైగా మరణాలు జరిగాయి. దరఖాస్తు ప్రక్రియలో ఆలస్యం కారణంగా సహాయం ఆలస్యమవుతోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో అమలు పై శ్రద్ధ లేకపోవడం మరో కీలక సమస్య. పల్నాడు వంటి కొత్త జిల్లాల్లో స్థానిక అమలు బలహీనంగా ఉంది. ఈ సమస్యలు కేవలం ప్రశాసనిక లోపాలకు మాత్రమే రిలేగేటెడ్ కాదు. ఇది పేదల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. జిల్లాలో బీపీల్ కుటుంబాల సంఖ్య 2.5 లక్షలకు పైగా ఉండగా, 2025 ఆగస్టు మిగతా 3వ పేజీలో



## కృపా దాస్‌కు ఉత్తమ ఉద్యోగ పురస్కారం లభించడం ప్రతిభకు పట్టం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వి.డి.వి.కృపాదాస్ కి గురువారం హైదరాబాదులో ఉమ్మడి రాష్ట్రాల సీడ్స్ మెన్ అసోసియేషన్ వారు ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందించి ఘనంగా ప్రతిభకు పట్టం కట్టడమేనని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి. ధర్మ చరణ్,మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ లు శుక్రవారం ఒక సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. నిబద్ధతకు నిలువుటద్దం...ప్రతిభకు ప్రతిరూపమైన కృపాదాస్ ఈ గౌరవం అందుకోవడం గర్వకారణం అన్నారు. రైతులకు కృపాదాస్ గారు విశేష సేవలు అందించారని ప్రశంసించారు.వ్యవసాయ శాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న కృపాదాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఉత్తమ ఉద్యోగి పురస్కారం అందుకున్న కృపాదాస్ ను వేద సీడ్స్ తరఫున ఘనంగా సత్కరించారు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి



3 లో



# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు

**దసరా నుంచి దీపావళి వరకు "సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్" ప్రచార కార్యక్రమాలు**

**జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరనుందని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో జీఎస్టీ అమలు ,అవగాహన కార్యక్రమం పైన సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఎంతగానో మేలు చేకూర్చనున్నాయన్నారు. నిత్యావసర సరుకులు, గృహ ఉపకరణాలు, ఔషధాలు, విద్య, స్టేషనరీ ఉత్పత్తులు, వస్త్రాలు , క్రీడా వస్తువులు, రవాణా, హోటల్ తదితర రంగాలలో నూతనంగా తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణల కారణంగా సెప్టెంబర్ 22 నుంచి పన్నులు తగ్గుతాయని కలెక్టర్ వివరించారు. వ్యవసాయ ఉపకరణాల ధరలు కూడా గణనీయంగా తగ్గుతాయని అన్నారు.జీఎస్టీ సంస్కరణలతో కలిగే మేలును ప్రజలకు వివరించడానికి, అవగాహన కల్పించడానికి సూపర్ జిఎస్టి -సూపర్ సేవింగ్స్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా దసరా నుండి దీపావళి వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహించ నున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలకి మిగతా 3వ పేజీలో

# వరికెపూడిశెల, పోలవరం - బనకచర్ల ప్రాజెక్టులు పురోగతి


**– పల్నాడు జిల్లా నీటి ప్రాజెక్టులకు కలెక్టర్ కృతిక శుక్ల భరోసా**
**– వేగవంత చర్యలు**












**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :** పల్నాడు జిల్లాలో నిర్మాణంలో ఉన్న వరికెపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మరియు పోలవరం–బనకచర్ల లింక్ ప్రాజెక్టులకు తన పూర్తి సహకారం అందిస్తానని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టులు జిల్లా వ్యవసాయం, తాగునీటి అవసరాలను తీర్చడంలో కీలకమని, సకాలంలో పూర్తి చేయడానికి అవసరమైన అనుమతులు, సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని ఆమె పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ అనుమతుల కోసం నిరీక్షణ లేకుండా సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ సమావేశం జిల్లాలో నీటి కరువు సమస్యలను పరిష్కరించడంలో ముఖ్యమైన మైలురాయిగా చూస్తున్నారు. పల్నాడు జిల్లా పశ్చిమ భాగాలు దశాబ్దాలుగా సాగునీటి కొరతతో సతమతమవుతున్నాయి. వరికెపూడిశెల ప్రాజెక్టు ద్వారా ఈ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా నదీల అనుసంధానానికి దోహదపడుతుంది, కానీ ఇది అంతర్రాష్ట్ర వివాదాలు, పర్యావరణ అనుమతులతో సవాళ్లు ఎదుర్కొంటోంది.

**వరికెపూడిశెల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు :**
వరికెపూడిశెల ప్రాజెక్టు పల్నాడు జిల్లాలోని మాచర్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉంది. ఇది వరికపూడివాగు నుంచి నాగార్జునసాగర్ రిజర్వాయర్ ఫోర్‌షోర్ వద్ద 1.547 టీఎంసీ నీటిని లిఫ్ట్ చేసి, సుమారు 1.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి రూపొందించబడింది. అదనంగా 1 లక్ష మందికి పైగా ప్రజలకు తాగునీరు సరఫరా చేయడం దీని ముఖ్య లక్ష్యం. మొదటి దశకు రూ. 340.26 కోట్లు వ్యయం అంచనా వేయగా మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ. 1,400 నుంచి రూ 1,500 కోట్ల వరకు ఉండవచ్చు అని అంచనా ఉంది. 2023 నవంబరు 15న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 2023 జూన్‌లో నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్‌లైఫ్ నుంచి అనుమతులు లభించాయి, ఇందులో 19.13 హెక్టార్ల ఫారెస్ట్ ల్యాండ్ డైవర్షన్ ఉంది. ఇటీవల సెప్టెంబరు 2025లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును వేగవంతం చేయడానికి ఆదేశాలు ఇచ్చారు, మచర్ల మున్సిపాలిటీకి అదనంగా రూ. 52 కోట్లు అలాట్ చేశారు. సమావేశంలో కలెక్టర్ శుక్లా అలైన్‌మెంట్ ఫిక్సింగ్‌ను వారం రోజుల్లో పూర్తి చేయాలని, ల్యాండ్ ప్లాన్ షెడ్యూల్స్ తయారు చేయాలని ఆదేశించారు. ఈ చర్యలు ప్రాజెక్టు వేగాన్ని పెంచుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

**పోలవరం – బనకచర్ల లింక్ ప్రాజెక్టు :**
పోలవరం–బనకచర్ల లింక్ (ప్రాజెక్టు పి బి ఎల్ పి) గోదావరి నుంచి (పోలవరం డ్యామ్) వరద నీటిని కరువు ప్రాంతాలకు మళ్లించడానికి రూపొందించబడింది. మొత్తం వ్యయం రూ. 81,900 కోట్లు, 416 కి.మీ. పొడవున్న కెనాల్స్, పైప్‌లైన్లు, లిఫ్టులతో 200 టీఎంసీ నీటిని (రోజుకు 2 టీఎంసీ) డైవర్ట్ చేయాలని ప్రణాళిక. మొదటి దశలో పోలవరం రైట్ మెయిన్ కెనాల్ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుస్ నుంచి 38,000 క్యూసెక్కుస్ కు పెంచడం లక్ష్యంగా ఉంది.

అయితే ఈ ప్రాజెక్టు తెలంగాణ, కర్నాటకతో వివాదాలు ఎదుర్కొంటోంది. తెలంగాణ ఇంచంపల్లి – గోదావరి లింక్‌ను ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించింది. కర్నాటక 64.75 టీఎంసీ క్లెయిమ్ చేస్తోంది. పర్యావరణ అనుమతులు ఇంకా లభించలేదు, ఇది ప్రాజెక్టును ఆలస్యం చేస్తోంది. నిపుణులు ఆర్థిక సాధ్యతపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు, ఆపరేషన్ మెయింటెనెన్స్ ఖర్చులు భారీగా ఉంటాయని హెచ్చరిస్తున్నారు. కలెక్టర్ శుక్లా ఈ ప్రాజెక్టుకు సహకారం అందిస్తానని చెప్పారు, జిల్లా స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే పల్నాడు జిల్లాలో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది, తాగునీటి సమస్యలు తగ్గుతాయి. అయితే అంతర్రాష్ట్ర సమన్వయం, పర్యావరణ అనుమతులు కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఈ ప్రాజెక్టు లను వేగంగా నిర్మించేందు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుసున్నారు.

## భావి భారతాన్ని తీర్చండి..!

**– ఉపాధ్యాయులకు జూలకంటి అభినందనలు..!**




**మాచర్ల మేజర్ న్యూస్ :**
ఉపాధ్యాయుల చేతుల్లోనే భావి భారతాన్ని తీర్చే శక్తి ఉంటుందని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. డీఎస్సీలో సత్తాచాటి, నూతన ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతిఒక్కరికీ శుక్రవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. అమరావతి వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ చేతులు మీదిగా నియామక పత్రాలు అందుకున్న మాచర్ల నియోజకవర్గ నూతన ఉపాధ్యాయుల బృందం శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటిని కలవగా వారిని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మెగా డీఎస్సీలో మాచర్ల నియోజకవర్గం నుంచి 98 మంది డీఎస్సీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగాలు సాధించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పల్నాడు జిల్లాలో అత్యధిక మంది నూతన ఉపాధ్యాయులుగా మాచర్ల నియోజకవర్గం నుంచి ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అలానే యువత విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో మరింతగా పోటీపడి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఈ సందర్భంగా జూలకంటి ఆకాంక్షించారు.

## గుర్తు తెలియని మృతదేహం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం కనుగొన్నట్లు కొత్తపేట సీఐ ఎం వీరయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఊరు పేరు చిరునామా తెలియని సుమారు 50 సంవత్సరాల వయసు కలిగిన మగ వ్యక్తి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద పడి ఉండగా స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు తేదీ 21.09.2025 గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ధ్రువీకరించినట్లు తెలిపారు. మృత దేహాన్ని మార్చురీలో భద్ర పరిచినట్లు, మృతుని ఆచూకీ తెలిసిన వారు కొత్తపేట పోలీస్ స్టేషన్ సంప్రదించగలరు. కొత్తపేట ఎస్ హెచ్ ఓ సెల్ నెంబర్ 8688831320, 08632221815 ఏ ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి 9849272293 తెలియజేసి మృతదేహాన్ని తీసుకు వెళ్ళవచ్చునని తెలిపారు.

## వివిఐటియూలో ముగిసిన “ ఇన్నొవాహ్యాక్ 2కే25” హ్యాక్ థాన్



**పెదకాకాని మేజర్ న్యూస్ :** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీ నందు (ఐయూసిఈఈ) ఇండో యూనివర్శల్ కొలాబరేషన్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 25, 26 తారీఖులలో 24గంటలు నిర్విరామంగా నిర్వహించిన “ ఇన్నొవాహ్యాక్ 2కె25 “ జాతీయస్థాయి హ్యాక్ థాన్ ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమెరికాకు చెందిన నార్తన్ ఐయోవా స్టేట్ యూనివర్శి ట్ ప్రో. పి. నాగేశ్వరరావు, వివిఐటియూ రిజిస్ట్రార్ డా. వై. మల్లికార్జునరెడ్డి హాజరయ్యి, విజేతలకు బహుమతులు అందించారు. 14 కళాశాలలకు చెందిన 361 మంది విద్యార్థిని, విద్యార్థులు 52 బృందాలుగా ఈ ఇన్నొవాహ్యాక్ హ్యాక్ థాన్ నందు పాల్గొన్నారు. విద్యార్థులు వారి బృందాలకు అందించిన స్మార్ట్ ఫార్మింగ్, వేస్ట్ మేనేజ్ మెంట్, స్మార్ట్ ఎనర్జీ, సోలార్ సవర్ మానిటరింగ్ వంటి అంశాలకు కృత్రిమేథను వినియోగించి పరిష్కారాలను కను గొన్నారు. ఈహ్యాకథాన్ నందు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సాంకేతికతో భూసారం మరియు తేమ మోతాదును తెలుసుకునే విధంగా నమూనా రూపొందించిన డీబగ్ థగ్స్ బృందం మొదటి బహుమతి గెలుపొందింది. ప్రొ. పి. నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేపట్టాలని, వ్యవస్థాపకత వైపు అడుగులు వేయాలని సూచించారు. ఆలోచనలను ఆవిష్కరించడానికి, సాంకేతిక సవాళ్ల పరిష్కారానికి ఇటువంటి హాక్ థాన్లు మంచి వేదికలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిఐటియూ డైరెక్టర్ డా. రావెల నవీన్, హ్యాకథాన్ సమన్వయకర్త కె. ఎస్. వివేక్, అధ్యపకులు పాల్గొన్నారు.

## నేటి నుండి వీణా అవార్డ్స్ నాటక, నాటికలు పోటీలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** కళల కానాచి తెనాలి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ వారి సంయుక్త నిర్వహణలో జాతీయస్థాయి పంచమ పద్య, సాంఘికనాటక, నాటికల పోటీలు , వీణా అవార్డ్స్ – 2025 ఈనెల 27వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు జరుగుతాయని కళల కాణాచి తెనాలి సంస్థ అధ్యక్షులు డాక్టర్ బుర్ర సాయి మాధవ్ తెలిపారు. స్థానిక కొత్తపేటలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయస్థాయి నాటక పోటీలు, వీణ అవార్డ్స్–2025 గోడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం బుర్ర సాయి మాధవ్ మాట్లాడుతూ కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగే పౌరాణిక పద్య నాటకం ,సాంఘిక పద్య నాటకం, సాంఘిక నాటికలు వంటి మూడు విభాగాల్లో ఈ పోటీలు జరుగుతాయని అన్నారు . ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు జరిగే ఈ ప్రదర్శనలలో సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది కళాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు ప్రవాస భారతీయులు డాక్టర్ బాబు ఆర్ వడ్లమూడి వంటి అనేక మంది తమ వంతు సహాయ సహకారాలు అందించారని అందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. సినీ నటుడు వేమూరి విజయభాస్కర్ మాట్లాడుతూ ఇటువంటి నాటక పోటీలు నిర్వహించటం అనుకున్నంత సులువైన పని కాదని అన్నారు. సాయి మాధవ్ గత ఐదు సంవత్సరాలుగా ఈ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని, ఈ కార్యక్రమంలో కళాభిమానులు, ప్రజలు , పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. తాడి బోయిన హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా లక్షలు ఖర్చు చేసి ఈ నాటక పోటీలు నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను అభినందించాల్సిన అవసరం ఉందని అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. కార్యక్రమంలో చెరుకుమల్లి సింగారావు, గరికపాటి సుబ్బారావు, అయినాల మల్లేశ్వరరావు, షేక్ అబ్దుల్ హకీమ్ జానీ, దేవరపల్లి భవాని, కొండముది రమేష్ ,రామలింగేశ్వరరావు, బడుగు మోహన్రావు, బోసు ,వెంకట్ వెంకటేశ్వరరావు, మధుకర్ , నారాయణ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాత్మక ఆలోచనకు చదరంగం ఆట దోహదం

**కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని వెల్లడి**

**విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా కొనసాగుతున్న 62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు**







**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

చెస్ ఆట వ్యూహాత్మక ఆలోచన, క్రమశిక్షణ, నిర్ణయ సామర్థ్యాలను పెంపొందిస్తుంది. ఇది వినయాన్ని, ఓటమిలో గౌరవాన్ని నేర్పుతుంది. ఈ ఆటను ప్రపంచానికి పరిచయం చేసింది మన దేశమేనని రూరల్ డెవలప్‌మెంట్ మరియు కమ్యూనికేషన్ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో "62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా జరుగుతున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రూరల్ డెవలప్‌మెంట్ మరియు కమ్యూనికేషన్ కేంద్ర సహాయ మంత్రి వర్యులు డాక్టర్ పెమ్మసాని చంద్ర శేఖర్ ముందుగా గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్‌బాబుతో ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ ఈ ఆటను ఆడుతున్నారని తెలిపారు. మహాభారతం కాలం నుండి నేటి వరకూ భారతదేశానికి చెస్ క్రీడలో గొప్ప మేధో సంపద, చారిత్రక వారసత్వం ఉన్నదన్నారు. చెస్ ఆటకు ఆవిర్భావం జరిగిన దేశం కూడా భారత్ అనే విషయం అందరికీ తెలిసిందేనని, గుప్త వంశం కాలంలో చెస్ ఆవిష్కరించబడిందన్నారు. మన గౌరవనీయ ప్రధానమంత్రి రాష్ట్ర ముఖ్యమంత్రి ఇద్దరూ అత్యంత ప్రగతిశీల దృష్టితో క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 10%-%15 సంవత్సరాల క్రితం వరకు క్రీడలకు అంత ప్రాముఖ్యత ఇవ్వకపోయినా, ఇప్పుడు 2047 విశ్వగురు భారత్ లక్ష్యంగా, భారతదేశాన్ని ప్రతి క్రీడలో అగ్రగామి చేయడానికి అనేక పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఖేలో ఇండియా కార్యక్రమం, ఇటీవల పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన జాతీయ క్రీడల బిల్లు, ఇవన్నీ భారత క్రీడాకారులు ప్రపంచ వేదికపై విజయం సాధించేందుకు ఉద్దేశించిన చర్యలేనని వెల్లడించారు. ప్రస్తుతం ఇవి ప్రతిపాదనల దశలో ఉన్న పథకాల్లో భాగంగా, జిల్లాలలో చిన్న స్థాయి క్రీడా కేంద్రాలు, రాష్ట్ర రాజధానులలో పెద్ద స్థాయి క్రీడా సముదాయాలు, అలాగే 3%-%4 నగరాల మధ్య ఒలింపిక్ స్థాయి గ్రాండ్ సెంటర్లు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు. దీనికి వేల కోట్ల రూపాయల పెట్టుబడి క్రీడా మౌలిక వసతుల కోసం కేటాయించబడుతుంది. ఈ ప్రక్రియలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ) నుండి ముఖ్యమైన ఆర్థిక మద్దతు అందుతోందన్నారు. ఈ ప్రతిష్టాత్మక చెస్ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న విజ్ఞాన యూనివర్సిటీకి, సహకరించిన ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి టోర్నమెంట్‌ల ద్వారా కోనేరు హంపి, ప్రగ్యానంద, విశ్వనాథన్ ఆనంద్ వంటి మేధావులు వెలుగులోకి వచ్చారన్నారు. ఇక్కడ పాల్గొంటున్న ఆటగాళ్లలో కూడా భవిష్యత్తులో అటువంటి మహానుభావులుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

**ఐదో రౌండ్ ఫలితాలు :**

2013 ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో విశ్వనాథన్ ఆనంద్‌కు సెకండ్‌గా ఉన్న, నాలుగు సార్లు జాతీయ చాంపియన్‌గా నిలిచిన జీఎం కృష్ణన్ సశికిరణ్, రైల్వేల అత్యధిక రేటింగ్ కలిగిన ఇంటర్నేషనల్ మాస్టర్ అరోన్యక్ ఘోష్తో కలిసి ఐదు రౌండ్లలో ఐదు పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లారు. వీరి వెనుక తొమ్మిది మంది ఆటగాళ్లు 4.5 పాయింట్లతో పోటీలో కొనసాగుతున్నారు. నిమ్జోవిచ్-లార్సెన్ ఆరంభంలో కేరళ యువ ఐఎం హెచ్. గౌతమ్ కృష్ణ చేసిన 39వ మూవ్ లోపాన్ని సశికిరణ్ మొదట వాడుకోలేకపోయినా, తర్వాత క్వీన్, రూక్, బిషప్‌లతో దాడి విరుచుకుపడ్డాడు. ప్రత్యర్థి నైట్ కదలలేని స్థితికి చేరడంతో గౌతమ్ లొంగిపోవాల్సి వచ్చింది. కారో-కాన్ డిఫెన్స్‌లో అన్ని మైనర్ పీసులు, క్వీన్లు మారిన తర్వాత, అరోన్యక్ ఘోష్కు సులభ విజయం దక్కింది. కశిష్ మనోజ్ జైన్ స్వచ్ఛందంగా రూక్ మార్పు చేసిన తర్వాత 44వ మూవ్‌లో పాన్ ప్రమోషన్ అడ్డుకోలేక జైన్ రాజీనామా చేశాడు. ఉత్కంఠభరిత పోరులో జీఎం ఎస్.పి. సేతురామన్, ఢిల్లీ ఐఎం ఆదీ అమేయపై బిషప్ త్యాగంతో విజయ దిశగా సాగినా, ఒక రూక్ తప్పిదం వల్ల స్థితి చేజారింది. అమేయ ధీటుగా పోరాడి, పైచేయి సాధించే స్థితికి వచ్చినా, చివర్లో వరుస తప్పిదాల కారణంగా గేమ్ 79 మూవ్‌ల తర్వాత డ్రాగా ముగిసింది. జీఎం సూర్యశేఖర్ గంగూలీ , లిబిజీఎం లలిత్ బాబు తో క్వీన్స్ గాంబిట్ ఆడి, 30 మూవ్‌ల తర్వాత డ్రాకు అంగీకరించారు. టాప్ సీడ్ పీ. ఇనియన్ (తమిళనాడు) కూడా కర్ణాటక ఐఎం వియాని ఆంటో డికున్హాపై గెలవలేక, ఒకే రంగు బిషప్ ఎండ్గేమ్‌లో 40 మూవ్‌ల తర్వాత డ్రా చేసుకున్నాడు. పుదుచ్చేరి ఐఎం ఎల్. శ్రీహరి, లిబిజయ్ సంతోష్ పర్వతరెడ్డి (ఉ.ప్ర.)లితో గేమ్‌లో పాన్ పట్టుకుని తన క్వీన్‌ను రూక్ దాడికి బలిచేశాడు. సమాన స్థితి నుంచి అజయ్ ఆధిక్యంలోకి వెళ్ళినా, వెంటనే తానే పొరబడటంతో మళ్లీ పరిస్థితి మారింది. చివరికి వరుస తప్పిదాల తరువాత శ్రీహరి రాజీనామా చేశాడు.

ఐదు సార్లు జాతీయ విజేత జీఎం అభిజీత్ గుప్తా, తమిళనాడు ఛాంపియన్ బి. విజయ్‌పై ఏడో వరుసలో శక్తివంతమైన పాన్ ఆధిక్యంతో సులభ విజయం సాధించాడు. ఆంధ్ర ఆటగాడు, రైల్వేల ఐఎం ఎస్. రవితేజ, ప్రపంచ అమెచ్యూర్ రజత పతక విజేత లిఎ. కుమరేష్ (తమిళనాడు)లిపై విజయాన్ని కొనసాగించాడు. బిషప్ వర్సెస్ నైట్ ఎండ్గేమ్‌లో రవి పాన్ ప్రమోషన్ అడ్డుకోలేక కుమరేష్ రాజీనామా చేశాడు.

## వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

కృష్ణా నది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కోరారు. కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం, అన్నవరపాలెం లంక గ్రామాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. లంక గ్రామాల ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. కృష్ణా నది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నదిని దాటుటకు ప్రయత్నించాదని విజ్ఞప్తి చేశారు. దాదాపు 4 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని తెలిపారు. నదిలో ఈతకు వెళ్ళడం, దుస్తులు ఉతకడానికి వెళ్ళడం వంటి పనులు చేయరాదని సూచించారు. అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించాలని అన్నారు. పంటల పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వర్షాలు, వరదల వలన నీటి నిలువ ఉండకుండా చూడాలని, పారిశుధ్యం పాటించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా, ఇన్ ఛార్జ్ తహసిల్దార్ గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ సహాయ పథకంలో లోపాలు

(మొదటి పేజీ తరువాయి)

నాటికి ఎన్ ఎఫ్ బి ఎస్ కింద లబ్ధిదారులకు లబ్ధి చేకూరలేదు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఇటీవల జిల్లా పరిశీలించినప్పుడు ప్రజా ఫిర్యాదులపై ఫీల్డ్ స్థాయిలో స్పందించారు. గ్రామాల్లో ప్రత్యేక సమీక్షలు జరిపి, అధికారుల ప్రతిస్పందనను అంచనా వేశారు. అయితే ఎన్ ఎఫ్ బి ఎస్ వంటి సంక్షేమ పథకాలపై ఇంకా రాయితీ లేదు. కలెక్టరేట్ నుంచి సమాచారం ప్రకారం "రెవెన్యూ విభాగం ద్వారా మార్గదర్శకాలు త్వరలో అందించబడతాయి. దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయడానికి తహసీల్దార్ లకు సూచనలు జారీ అవుతాయి" అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా దరఖాస్తులు వేగవంతం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి.పల్నాడు జిల్లా, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్లతో కూడా ఈ సమస్యలు విస్తృతంగా ఉన్నాయి. గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలి. లేకపోతే పథకం లక్ష్యాలు సాధించలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ త్వరలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, రెవెన్యూ శాఖ నుంచి గైడ్‌లైన్స్ విడుదల చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

## జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

జాయింట్ కలెక్టర్ నోడల్ అధికారిగా, వాణిజ్య పన్నుల శాఖ నోడల్ డిపార్ట్మెంట్ గా వ్యవహరిస్తుందన్నారు. జిల్లా మండల మున్సిపాలిటీ గ్రామ వార్డు స్థాయిలో వివిధ శాఖల అధికారులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించే అంశంపై చర్యలు చేపడతామన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో జీఎస్టి హెల్ప్ డెస్క్ లో ఏర్పాటు చేసి ఆయా శాఖలకు సంబంధించిన ఏఏ వస్తువులపై జీఎస్టీ సంస్కరణల అనంతరం ధరలు తగ్గనున్నాయో వివరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

**సెప్టెంబర్ 25 నుంచి 29 వరకు**

హౌస్ హెూల్డ్ సేవింగ్స్ సంబంధించి జిల్లాలోని గ్రామ వార్డు సచివాలయాలు వద్ద ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం, జీఎస్టీ సంస్కరణలకు ముందు తరువాత ధరలు తగ్గడం గురించి ప్రదర్శనలు తదితరాలను వివరిస్తారు. సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి సంస్కరణల మేలును వివరిస్తారని తెలిపారు.

**సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 6 వరకు**

వ్యవసాయం మరియు ఇతర వృత్తులకు సంబంధించిన వ్యక్తులకు కలిగే మేలును రైతు సేవా కేంద్రాలు, జిల్లా, మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద అవగాహన కల్పిస్తారన్నారు. ట్రాక్టర్ ర్యాలీలు, వ్యవసాయ పరికరాల ప్రదర్శనలు, మేళాలు, వర్క్ షాప్ లు, ఫ్లయర్ల పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు.

**అక్టోబర్ 7 నుంచి అక్టోబర్ 13 వరకు**

మానవ వనరుల అభివృద్ధి, సాంకేతికత డిజిటల్ సాధికారత కు సంబంధించిన రంగాలలో జరిగే మేలును పాఠశాలలు, జూనియర్ కాలేజీలు, ఉన్నత విద్యాసంస్థలు, ఆసుపత్రులు ,ఆరోగ్య కేంద్రాలు జిల్లా మండల నియోజకవర్గ కేంద్రాల వద్ద ఎస్సే రైటింగ్, పెయింటింగ్ కాంపిటీషన్లు, ఉపన్యాస పోటీలు, ఎగ్జిబిషన్లు మేళాలు సెమినార్లు తదితర కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పిస్తామని కలెక్టర్ వివరించారు.

**అక్టోబర్ 14 నుంచి 18 వరకు**

అభివృద్ధి సంపద సృష్టి రంగాల మీద జీఎస్టీ సంస్కరణల కారణంగా కలిగే మేలును వివరించడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అదే విధంగా జిల్లా స్థాయిలో షాపింగ్ వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు అక్టోబర్ 19 కు ఒక రోజు ముందుగా ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ, సామూహిక దీపావళి వేడుకలుబి జిల్లాస్థాయిలో నిర్వహించే విధంగా చర్యలు చేపడతామని కలెక్టర్ వివరించారు.అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తూ జీఎస్టి సంస్కరణల కారణంగా ప్రజలకు కలిగే మేలును క్షేత్రస్థాయిలో వివరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మసీదుల సమస్యల పరిష్కరించండి

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్రంలో మసీదులు నిర్మాణానికి, మరమ్మతులకు, కబరస్తాన్ల అభివృద్ధి వక్ఫ్ బోర్డు ద్వారా రివాల్వింగ్ ఫండ్ ఇప్పించాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ కోరారు. శుక్రవారం అసెంబ్లీ వేదికగా ముస్లిం మైనారిటీల కోసం తన గళం వినిపించారు. తొలుత గోవాలో ఉద్రిక్తతల సమయం లో అక్కడ చిక్కుకున్న ఏపీ వాసులను విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చొరవ తీసుకుని స్వగ్రామాలకు చేర్చేందుకు చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి లోకేశ్ నిబద్ధత, అంకితభావం దేశంలోని నాయకులందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.

## ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే నజీర్

**గుంటూరు జిల్లా పత్రిక సూర్య బ్యూరో**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జమీందారీ వ్యవస్థపై ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే , అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా నగరంలోని రజకసత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో చాకలి ఐలమ్మ పోరాటం చరిత్మాత్మకమన్నారు. భూమి నాది, పంట నాది .. మీ పెత్తనమేంటని దొరలని ప్రశ్నించిన వీరనారి అని కొనియాడారు. హక్కుల కోసం పోరాడటానికి ధైర్యం కావాలని, అప్పుడే బానిసత్వాన్ని జయించవచ్చని చాటిచెప్పారని పేర్కొన్నారు. తెలంగాణలో ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నారంటే ఆమె పోరాటం గొప్పతనం తెలుస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలకులు గంజం రాఘవేంద్ర, డిప్యూటీ మేయర్ సజీలా, జాగర్లమూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్స్ ఇర్రి ధనలక్ష్మి, మీరవాలి,చీష్టి, డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, జడ సురేష్, మాదాసు శేఖర్, బంతల సాయిబాబు, కలికిపూడి అంకమ్మరావు, దుర్గాప్రసాద్, చట్టూ కనకారావు, పొదిలి రమేష్, సంగేపు రాజేష్, మోపిదేవి రాజేష్, దమ్మాటి భాస్కర్, వల్లూరి సాయి చైతన్య, రావూరి మోహన్రావు, రాచకొండ లక్ష్మయ్య, వీరవల్లి బాలచంద్ర, ఈదర నాగేశ్వరరావు, గూడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగురాళ్ళ "స్వస్త్ నారి స్వ శక్తి పరివార్ అభియాన్" మెడికల్ క్యాంపు కార్యక్రమం

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న కూటమి ప్రభుత్వ నేతలు**

**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :**
భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళల ఆరోగ్య రక్షణ కోసం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02 వరకు నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపులలో భాగంగా పట్టణంలోని అన్నా క్యాంటీన్ వద్ద, సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నిర్వహించిన "స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్" మెడికల్ క్యాంపును గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పిడుగురాళ్ల పట్టణంలోని కూటమి నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పిడుగురాళ్ల పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, పల్నాడు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షుడు పాండురంగ శ్రీను, జన సేన పార్టీ మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్, పల్నాడు జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ, గురజాల నియోజకవర్గం టిడిపి అధికార ప్రతినిధి వడ్డవలి సాంబశివరావు, పిడుగురాళ్ల పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు వల్లెపు రామకృష్ణ, పల్నాడు జిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రెటరీ దూదేకుల కాశీం సైదా, తదితర కూటమి ప్రభుత్వ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## శ్రీమహాలక్ష్మీదేవి అలంకారములో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు

**పెదకాకాని మేజర్ న్యూస్ :**
పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా ఉత్సవాలలో భాగముగా శుక్రవారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ మహాలక్ష్మీదేవి అలంకారములో భక్తులు దర్శించుకున్నారు. దసరా ఉత్సవాలు ఆలయ స్థానాచార్యులు పొత్తూరి సాంబశివరావు పర్యవేక్షణలో ఉదయం సుప్రభాతసేవ, హారతులు, విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనములు, పంచగవ్యప్రాశన, మహన్యాసపూర్వక ఏకాథశ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు, సాయంత్రం శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పంచహారతులు, ఆలయ ప్రదక్షణ, తీర్ధప్రసాదములు వినియోగము జరిగినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. యాగశాల నందు భక్తులు రుద్ర, చండీ హెూమములు జరిపించుకున్నారు.



దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు అన్నప్రసాదము స్వీకరించినారు. సాంస్కృతిక కార్యక్రమములలో భాగముగా శుక్రవారము సాయంత్రం గం. 6.00 నుండి నాట్యవేద ఆర్ట్స్ అకాడమి, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యం, గం. 7.00 నుండి శ్రీ నృత్య కళానిలయం, విజయవాడ వారిచే కూచిపూడి నృత్యం, గం. 8.30 నుండి శ్రీ ఉప్పలపాటి సైదులు, ఉప్పలపాడు వారిచే శ్రీకృష్ణ రాయభారము నాటకం నుండి పడక సీను, గం. 9.30 నుండి శ్రీ. వెంకట సుబ్బయ్య, పెదకాకాని వారిచే శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం నుండి యుద్ధం సీను భక్తులను రంజింపజేసినవి. ఉత్సవాల 6వ రోజు శనివారము శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు శ్రీ లలితా త్రిపురసుందరీదేవిగా భక్తులను అనుగ్రహిస్తారని ఆలయ ఉపకమీషనరు తెలిపారు.

## ఎం ఏ ఎం కళాశాలలో అత్యంత ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు





**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
శుక్రవారం స్థానిక కేసనపల్లి లోని ఎంఏఎం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ఎం ఏ ఎం కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వి రాజ్ , కృష్ణవేణి కళాశాల డైరెక్టర్ కోమటినేని నాసరయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. మెదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ విద్యార్థులు స్క్రీన్ టైమ్ తగ్గించి స్కిల్ ని పెంచుకోవాలని చెప్పేసి అని చెప్పడం జరిగింది. కళాశాల డైరెక్టర్ దరువురి శ్రావ్య పృథ్వీరాజ్ మాట్లాడుతూ మాట్లాడుతూముఖ్యంగా ఆడపిల్లలకి ఇంటి పేరు మాత్రమే తల్లిదండ్రులు ఇస్తారు మంచి పేరు మీరే తెచ్చుకోవాలి అని చెప్పేసి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడారు. కోమటి నేని నాసరయ్య మాట్లాడుతూ స్టూడెంట్స్ అందరు కూడా చూడండి ఒకే వైపే చూడండి అది పుస్తకాలు వైపే చూడండి అని సెలవిచ్చారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు అధ్యక్షత వహించారు. స్టూడెంట్స్ అందరూ కూడా ఈ కార్యక్రమంలో ఆటపాటలతో హెూరెత్తించే కేరింతలతో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిలువూరులో రాష్ట్రీయ పోషణ మహెూత్సవం

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల పరిధి లోని చిలువూరు గ్రామంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహెూత్సవ కార్యక్రమం శుక్రవారం జరిగింది. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్ ,సర్పంచ్ చిలువూరు మాణిక్యం, వైద్యులు అబ్దుల్ రహ మాన్ , డాక్టర్ ఇందిరా, అంగన్వాడి సూపర్వైజర్ ఎం .భవాని తదిత రులు పాల్గొన్నారు.. పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లో స్థూలకాయ మరియు బాల్య సంరక్షణకు పునాది వేయడం, గర్భిణీలకు, బాలింతకు గ్రామ ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఎయిమ్స్ వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి హెల్త్ అవేర్నెస్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గర్భవతులు, బాలింత లు చిన్నపిల్లలు ,అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ కుటుంబ సహాయ పథకంలో లోపాలు

**– లబ్ధిదారులకేది చేయూత..**
**– పల్నాడు జిల్లాలో అమలు గాని పరిస్థితి**

**పల్నాడు జిల్లా ప్రతినిధి, నేటి దినపత్రిక సూర్య :**
పల్నాడు జిల్లా గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో జాతీయ కుటుంబ సహాయ పథకం ( ఎన్ఎఫ్ బిఎస్ ) అమలు కాని కారణంగా వేలాది పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందటం లేదు. రెవెన్యూ శాఖ నుంచి గ్రామ వార్డు సచివాలయాలకు స్పష్టమైన మార్గదర్శకాలు రానందున, మండల రెవెన్యూ కార్యాలయాల లో అమలుపై శ్రద్ధ లేకపోవడానికి ఈ సమస్యలు ముఖ్య కారణాలుగా కనిపిస్తున్నాయి. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ. 20,000 లు ఆర్థికసహాయం అందించాల్సి ఉంది. జిల్లాలో దరఖాస్తు ప్రక్రియపై స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల , అధికారుల అశ్రద్ధ వల్ల లబ్ధిదారులు బాధితులవుతున్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఈ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థలు, ప్రజాసంస్థలు డిమాండ్ చేస్తున్నాయి.

జాతీయ సామాజిక సహాయ ప్రోగ్రాం లో భాగమైన ఎన్ ఎఫ్ బి ఎస్ పథకం 1995లో ప్రారంభమైంది. దారిద్ర్య రేఖకు (బీపీల్) కింద ఉన్న కుటుంబాల్లో ప్రధాన ఆదాయకర్త (18–59 సంవత్సరాల మధ్య వయస్సు) మరణించినప్పుడు ఆ కుటుంబానికి ఒక్కసారి రూ. 20,000 సహాయం అందించి ఆర్థిక భరోసా కల్పించడం దీని లక్ష్యంగా ఉంది. .ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకం మీసేవా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు కానీ జిల్లా యంత్రాంగం స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వలేదు. మరణ శవపత్రం, బీపీల్ కార్డు, ఆధార్ వంటి పత్రాలతో అర్హులు నమోదు చేసుకోవచ్చు.. కానీ పల్నాడు జిల్లాలో 2022లో ఏర్పడిన ఈ కొత్త జిల్లాలో రెవెన్యూ విభాగం నుంచి స్థానిక స్థాయి అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు అందలేమని గ్రామీణ ప్రజలు ఫిర్యాది చేస్తున్నారు. స్థానిక గ్రామాల్లో జరిపిన సర్వేలు, ప్రజాసంస్థల నివేదికల ప్రకారం గ్రామ వార్డు సచివాలయాల్లో దరఖాస్తు ఫారమ్‌లు, ప్రక్రియల గురించి అవగాహన లేకపోవడం పెద్ద సమస్యగా ఉంది. ఉదాహరణకు జిల్లాలోన దాదాపు 2024 –25లో 150కి పైగా మరణాలు జరిగాయి.



దరఖాస్తు ప్రక్రియలో ఆలస్యం కారణంగా సహాయం ఆలస్యమవుతోంది. తహసీల్దార్ కార్యాలయాల్లో అమలు పై శ్రద్ధ లేకపోవడం మరో కీలక సమస్య. పల్నాడు వంటి కొత్త జిల్లాల్లో స్థానిక అమలు బలహీనంగా ఉంది. ఈ సమస్యలు కేవలం ప్రశాసనిక లోపాలకు మాత్రమే రిలేటెడ్ కాదు. ఇది పేదల జీవితాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. జిల్లాలో బీపీల్ కుటుంబాల సంఖ్య 2.5 లక్షలకు పైగా ఉండగా, 2025 ఆగస్టు నాటికి ఎన్ ఎఫ్ బి ఎస్ కింద లబ్ధిదారులకు లబ్ధి చేకూరలేదు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఇటీవల జిల్లా పరిశీలించినప్పుడు ప్రజా ఫిర్యాదులపై ఫీల్డ్ స్థాయిలో స్పందించారు. గ్రామాల్లో ప్రత్యేక సమీక్షలు జరిపి, అధికారుల ప్రతిస్పందనను అంచనా వేశారు. అయితే ఎన్ ఎఫ్ బి ఎస్ వంటి సంక్షేమ పథకాలపై ఇంకా రాయితీ లేదు. కలెక్టరేట్ నుంచి సమాచారం ప్రకారం "రెవెన్యూ విభాగం ద్వారా మార్గదర్శకాలు త్వరలో అందించబడతాయి. దరఖాస్తు ప్రక్రియను వేగవంతం చేయడానికి తహసీల్దార్ లకు సూచనలు జారీ అవుతాయి" అని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా దరఖాస్తులు వేగవంతం చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. పల్నాడు జిల్లా, గురజాల, నరసరావుపేట, సత్తెనపల్లి రెవెన్యూ డివిజన్లతో కూడా ఈ సమస్యలు విస్తృతంగా ఉన్నాయి. గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయాలి.

లేకపోతే పథకం లక్ష్యాలు సాధించలేమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ త్వరలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి, రెవెన్యూ శాఖ నుంచి గైడ్‌లైన్స్ విడుదల చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

## లాలుపురంలో 164 మందికి ఆరోగ్య పరీక్షలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలో శుక్రవారం స్వస్థ నారి, సశక్త్ పరివార్ అభయాన్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 164 మందికి బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. హెూమియో వైద్య శిబిరాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పెద పలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు. ఐసిడిఎస్ అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో పోషకాహార పదార్థాలు, పండ్లను ప్రదర్శించారు.

## శ్రీ గౌరీ దేవిగా భక్తులకు దర్శనమైన శ్రీ మహంకాళి అమ్మవారు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**
దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీ గౌరీదేవిగా దర్శనమిచ్చారు .దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయ పూజారులు శ్రీ మహంకాళి అమ్మవారిని శ్రీ గౌరీ దేవిగా అలంకరణ చేయడంతో, భక్తులకి గౌరీదేవిగా దర్శనమిచ్చారు .భక్తులు శ్రీ గౌరీదేవిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# జాషువా కవిత్వం సామాజిక సమానతకు సోపానం

**– మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్**



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**

జాషువా కవిత్వం దేశంలో అసమాన తల పై తన కలం ద్వారా, అస్పృశ్యతను చీల్చి చెండాడిన కవి చక్రవర్తి జాషువా అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. కార్డ్స్ సంస్థ దళిత రచయితల సంఘం ఆధ్వర్యంలో గుంటూరు సంతోష్ నగర్ లోని ఆర్నాల్డ్ ఆడిటోరియం లో నిర్వహిస్తున్న జాషువా జయంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా వచ్చి మాట్లాడారు. ఈ సాహితీ సభకు దళిత్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స లర్ ఆచార్య గుజ్జర్ల మూడి కృపాచారి అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాషువాకు సాగిలేద జాషువాకు సాగిలేర ని సమాజం బతుకున్నంత కాలంని జాషువా సాహిత్యం జాషువా జీవించే ఉంటారని ఆయన అన్నారు. కార్డ్స్ సంస్థ జాషువా సాహిత్యం తొ పామర్ని నుండి పండితుని వరకు నాలుగు దశాబ్దాలుగా చైతన్యంతీసుకొస్తున్నారని ఆయన అన్నారు . కళాశాల నాగార్జున యూనివర్సిటీ లా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ యన్ సతీష్ మాట్లాడుతూ జాషువా సాహిత్యము అణగారిన వర్గాల గొంతుక అని అన్నారు. దళిత రచయితల సంఘం అధ్యక్షులు కార్య నిర్వాహకులు డా. యం స్వర్ణలత దేవి మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో జాషువా లేకుండా సాహిత్యం లేదని జాషువా మహిళల హక్కుల కోసం పోరాడాలని తన రచనల ద్వారా సమాజాన్ని ప్రశ్నించారని అనిఆమె అన్నారు. జాషువా కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు పి. రమణ మాట్లాడుతూ నేటి యువత జాషువాప్రశ్నించే తత్వాన్ని ఆదర్శంగా తీసుకుని కుల వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని ఆయన కోరారు. దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు వినయ్ కుమార్ మాట్లాడుతూ జాషువా మహా తత్తువేత్తని, నేటి తరానికి జాషువా రచనలు ఆదర్శమని, కార్డ్స్ సంస్థ జాషువా సాహిత్యానికి చేస్తున్న కృషికి అభినందనీయమని ఆయన అన్నారు.

కార్డ్స్ సంస్థ డైరెక్టర్ డా కె. మేరీ మాట్లాడుతూ జాషువా గబ్బిలం పిర దౌసి, ముంతాజ్ మహల్ కావ్యాల ద్వారా దళితులలో చైతన్య స్ఫూర్తినింపారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రేడియో రంజన్ డైరెక్టర్ ఎం. సత్యవాణి, కార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ టి. అమర్నాథ్ ప్రజ్ఞా చారి, జై. రాజకుమారి, విల్సన్ తదితరులు జాషువా సాహిత్యం గురించి మాట్లాడారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు దళిత రచయితల సంఘం, కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు డా. రంజన్ బాబు విగ్రహానికి పూలమాలవేసి, మాకవి గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల చేసి నివాళులు అర్పించారు. కార్యక్రమ అనంతరం కార్డ్స్ సంస్థ చె జాషువా సాహిత్య పురస్కారం రచన రంగంలో కె. విల్సన్ రావు, కు విద్య రంగంలో జె. రాజకుమారికి, కళా రంగంలో జి. జాన్ పాల్, కు కవితా సామాజిక సేవా రంగంలో ఎస్. ప్రభాకర్ కు జాషువా సాహితీ పురస్కారాలను ముఖ్య అతిథి డొక్కా మాణిక్య వరప్రసాద్, కృపాచారి, స్వర్ణ లతా దేవి చేతుల మీదుగా అవార్డ్స్ ప్రధానం చేశారు. ఈ సభలో పి. రమణకు కార్డ్స్ సంస్థ, దళిత రచయితల సంఘం ఘనంగా స్వర్ణాభిషేక సత్కారం చేశారు. ఈ సభలో జాషువా సాంస్కృతిక శాఖ జాషువా పై మరింతపాడినచైతన్య గీతాలు మరింత ఆకట్టుకున్నాయి.

# పినపాడు లో స్వస్థనారి సశక్తి పరివార అభియాన్ వైద్య శిబిరము




**తెనాలి, మేజర్ న్యూస్ :** పినపాడు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం నిర్వహించారు. కౌన్సిలర్ షేక్ ఇస్మాయిల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. స్వస్థ నారి సశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమ నోడల్ అధికారి డాక్టర్ వేముల ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ వేముల ప్రియాంక మాట్లాడుతూ భారత దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఈ శిబిరాలు ముఖ్యంగా మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేయడమైనదని, రాబోయే 10 సంవత్సరముల కాలములో వచ్చే క్యాన్సర్ను ముందుగానే గుర్తించవచ్చని అన్నారు. ముఖ్యంగా స్త్రీలలో గర్భాశయ క్యాన్సర్ రొమ్ము క్యాన్సర్ సర్వీస్ క్యాన్సర్ వంటి క్యాన్సర్ రావడానికి అవకాశం ఉంటుందని ఇది ఏ వయసులో వారికి అయినా రావచ్చునని తెలిపారు. అన్ని వయసుల మహిళలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పినపాడు వైద్యాధికారి డాక్టర్ పరిశపోగు హానోక్ బాబు మాట్లాడుతూ మహిళలకు అవసరమైన వైద్య సేవలను అందించడానికి ఆయుష్ విభాగ వైద్యులు డాక్టర్ రావూరిమోనిక, గైనకాలజిస్ట్ డాక్టర్ పి భార్గవి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దంత వైద్య నిపుణులు డాక్టర్ సుజిత , కంటి విభాగం నుంచి వినోద్ బాబు అందుబాటులో ఉన్నారని తెలిపారు. తెనాలి సహాయ మలేరియా అధికారి చెరసాని ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దోమలు నీటి నిల్వలు వాటి వల్ల కలిగే అనర్థాలను గురించి వివరించారు. స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారిణి విజయగౌరీ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో లభించే వివిధ పోషక పదార్థాలు మరియు వాటి యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు. కార్యక్రమంలో ఐ టి సి ప్రదం డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ మాదాసు స్వాతి, లెప్రసిడిపిఎంఓ జంగం శ్యామ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠఉమాకాంత్, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, సీనియర్ హెల్త్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఆరోగ్య పర్యవేక్షకురాలు , దాసరివిజయ కుమారి, కంపసరోజినీ, శానిటరీ సూపర్వైజర్ మైలా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నియంత్రణలో అతిసార : కలెక్టర్ ఏతమీమ్ అన్సారియా



**గుంటూరు మేజర్ న్యూస్ :** జిల్లాలో అతిసార వ్యాధి నియంత్రణలో ఉందని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ శుక్రవారం జిల్లా కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 177 కేసులు నమోదు అయ్యాయన్నారు. గుంటూరు పట్టణం నుండి 152కేసులు రాగా, గ్రామీణ ప్రాంతం నుండి 25కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. వివిధ ప్రాంతాల నుండి కేసులు నమోదు అయ్యాయని, ఆయా ప్రాంతాలకు ప్రత్యేక అధికారులను నియమించి నిశితంగా పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో 91 కేసులు చికిత్స పొందుతున్నారని తెలిపారు. నియంత్రణ చర్యలు పూర్తి స్థాయిలో చేపట్టామని 120 ప్రైవేట్ ఆర్. ఓ ప్లాంట్లను గుంటూరు పట్టణంలో తనిఖీ చేయగా 21 ప్లాంట్లలో హానికారక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందని, వాటిని తక్షణం సీజ్ చేశామని వివరించారు. గ్రామీణ ప్రాంతంలో 140 ప్రైవేట్ ఆర్. ఓ ప్లాంట్లను తనిఖీ చేయగా 16 నీరు కలుషితం జరిగినట్లు గుర్తించడం జరిగిందని చెప్పారు. అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని, దాదాపు 8 వేల గృహాలలో సర్వే చేశామని అన్నారు. నీటి సరఫరాను నిలుపుదల చేసి ప్రత్యేకంగా సరఫరా చేస్తున్నామని తెలిపారు. వ్యాధుల విస్తృతికి ప్రమాదకరంగా ఉండవచ్చు అనే బయట ఆహార విక్రయాలు నివారించామని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ అతిసార వంటి వ్యాధులు ప్రబలిన తక్షణం ఆయా ప్రాంతాల్లో తాగునీరు నిలుపుదల చేయడం, పారిశుధ్యం పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. 24 గంటల్లో అరికట్టుకు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ లు సంబంధిత మున్సిపల్ కమిషనర్ లను పర్యవేక్షణ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర పాలక కమిషనర్ పులి శ్రీనివాసులు,



జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజా వలి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి. వి. నాగ సాయి కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక తదితరులు పాల్గొన్నారు.

# బరంపేటలో స్వస్త్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ మెడికల్ క్యాంపు కార్యక్రమం



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

స్థానిక బరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వంకు స్వస్త్ నారీ – సశక్త్ పరివార్ నిర్వహిస్తున్నారు. డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రతి మహిళ ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో క్యాన్సర్, టిబి తదితర వ్యాధుల పరీక్షలు, టీకాలు సహా అన్ని రకాల ప్రముఖ వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. బరంపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏరియా హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు ఇన్‌చార్జి చంద్రశేఖర్, 32వ వార్డు మాజీ కౌన్సిలర్ గఫర్, ఆశా వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్య జాగ్రత్తల పట్ల ప్రజలకు అవగాహన



**పిడుగురాళ్ల, మేజర్ న్యూస్ :**

పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామంలో రోజువారి జ్వరాల సర్వేలో భాగంగా శుక్రవారం ఒకటవ సచివాలయ పరిధిలో 103 గృహాలను సందర్శించడం జరిగిందని ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. జలుబు దగ్గుతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. శుక్రవారం జ్వరాల సర్వే తోపాటు ఫ్రైడే – డ్రైడే కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా మొదలగు వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా నీటి కలుషితం వలన సంభవించు వాంతులు, విరోచనాలు, పచ్చకామెర్లు గురించి ఆరోగ్య సిబ్బంది గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త షేక్ జానీ మీరా, జే. రమాదేవి ఎంపీహెచ్ఏ (యఫ్), ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వరద కారణంగా నిలిచిపోయిన రాకపోకలు

**– ఆర్టీసీ బస్సు సర్వీసులు నిలిచిపోయిన వైనం.**
**– వాగు పై హైలెవల్ బ్రిడ్జికై గ్రామస్తుల ఎదురుచూపు**

**వెల్దుర్తి మేజర్ న్యూస్ :** వెల్దుర్తి మండల పరిధిలోని పట్లవీడు %–%యర్రబాలెం గ్రామాల మధ్య ఉన్న వాగు వర్షాకాలం రాగానే ప్రజలకు తలనొప్పిగా మారింది. వాగు పై ఉన్న తక్కువ స్థాయి బ్రిడ్జి మీదుగా వర్షపు నీరు పొంగిపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతున్నాయి. దీంతో పట్లవీడు, యర్రబాలెం, మండాది, ముటుకూరు, శివలింగాపురం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆసుపత్రి అవసరాలు, అత్యవసర పనులు ఉన్నప్పుడు మాచర్ల పట్టణానికి చేరుకోలేక ప్రాణాలకే ముప్పు ఏర్పడుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక ఆర్టీసీ బస్సు సదుపాయం కూడా వాగు ఉధృతితో నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు రోజువారీ కష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు తప్పనిసరిగా ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వాగు పై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం అత్యవసరం అని పేర్కొంటూ, ప్రభుత్వం తక్షణమే స్పందించి పనులు చేపట్టాలని పట్లవీడు, యర్రబాలెం, ముటుకూరు, శివలింగాపురం గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.



# ఈ నెల 27న మెగా జాబ్ మేళా



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న స్థానిక SKBR కళాశాల నందు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం ఓ ప్రకటన లో వెల్లడించారు. టాప్ మల్టీ నేషన్ కంపెనీలతో నిర్వహించే ఈ జాబ్ మేళ లో పెద్దఎత్తున నిరుద్యోగ యువత పాల్గొని, ఉద్యోగాలు సాధించాలని ఆయన కోరారు. ప్రస్తుతం ఆన్ లైన్.., ఆఫ్ లైన్ రిజిస్ట్రేషన్లు మొదలయ్యాయని, యువత తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని కోరారు. మరిన్నీ వివరాలకు ఫోన్ నెంబర్లు 77027 00990, 94921 58153 లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్ :** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటనపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 17న గుర్తుతెలియని వ్యక్తి (58) బుడంపాడు అండర్ పాస్ కింద రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. ఆచూకీ తెలిసినవారు నల్లపాడు పోలీస్ వారి సెల్ నెంబర్ కు 8688831590 సంప్రదించాలని ఎస్సై మహేష్ కోరారు. మృతదేహాన్ని జి జి హెచ్ మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు.

# లలిత పీఠంలో అమ్మవారికి విశేష పూజలు



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** గుంటూరు నగర శివారు చౌడవరం శ్రీ లలిత పీఠంలో దసరా శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. పీఠం వ్యవస్థాపకులు మేళ్లచెరువు సుబ్రహ్మణ్య శర్మ (శర్మజీ) ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా యువతులు ప్రదర్శించిన భరతనాట్యం భక్తులను అలరించింది. ప్రతిరోజు అమ్మ వారికి శ్రీ చక్రార్చన, కుంకుమార్చన, లలితా సహస్రనామం పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శర్మజీ తెలిపారు. భక్తులకు తీర్థప్రసాదాలను నిర్వహిస్తు న్నారు.

# తురకపాలెం లో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ : డాక్టర్ ప్రసాద్ రావు

**మాచవరం, మేజర్ న్యూస్ :**

మాచవరంమండలం తురకపాలెం గ్రామంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా తురకపాలెం గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యు లు డాక్టర్ ప్రసాదరావు మాట్లాడుతూ మహిళలు పౌష్టిక ఆహారం లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు అలాగే ప్రస్తుత సీజన్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు అనంతరం మహిళలకు క్యాన్సర్, మరియు రక్త పరీక్షలు నిర్వహించారు. మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షులు అస్సాన్ వలి మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా మహిళల కోసం కార్యక్రమం నిర్వహించచడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాబు వలి ఎంఎల్పిహెచ్ సరోజినీ ఏఎన్ఎం లో ఆశా వర్కర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.




# బాలయ్య వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం పవన్ స్పందించకపోవడం బాధాకరం

**– బాలకృష్ణ తక్షణం క్షమాపణలు చెప్పాలి**
**– సూపర్ సిక్స్... అట్టర్ ప్లాప్**
**– జిల్లా గ్రంథాలయాల సంస్థ పూర్వ చైర్మన్ "చిట్టా"**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** అసెంబ్లీలో బాలకృష్ణ సినీనటులు చిరంజీవిపై చేసిన వాక్యాలను ఆయన తమ్ముడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించి ఖండించకపోవడం దారుణమని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయాల సంస్థ పూర్వ చైర్మన్ వైయస్సార్ సిపి నాయకులు చిత్త విజయభాస్కర్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెగాస్టార్ చిరంజీవి ఉద్దేశించి శాసనసభ్యులు బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఆయన పత్రిక సమావేశం నిర్వహించారు. శుక్రవారం పట్టణంలో ఆయన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ.... శాసన సభలో బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్ గురించి సైకో అని,హీరో చిరంజీవి ని వాడు వీడు సంబోధించడం బాధాకరమన్నారు.. అసెంబ్లీ లో బాలకృష్ణ మద్యం తాగి అవాకులు చవాకులు పేలినట్లు తెలుస్తోందని చిట్టా విమర్శించారు. చట్టం మీద అవగాహన కలిగిన వ్యక్తులు ఈ వ్యాఖ్యలను ఖండించి, బాలకృష్ణ చేత క్షమాపణలు చెప్పించాలని డిమాండ్ చేశారు. బాలకృష్ణ వ్యాఖ్యలను జనసేన నాయకులు ఎవరు స్పందించలేదని, ప్రశ్నించడానికి వచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవిలో ఉండి ఖండించకపోవడం దురదృష్టకరమన్నారు.

బిజెపి నాయకులు కామినేని శ్రీనివాసరావు వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయ న్నారు.. ముఖ్యమంత్రి పదవి కోసం లోకేష్ పలు మార్లు ఢిల్లీ వెళ్లి ప్రధాని కలుస్తున్నాడని, తనని ముఖ్యమంత్రి ని చేయమని ప్రాధేయ పడుతున్నాడని ఆరోపించారు. ప్రజల్లో జన బలం వున్న నేత మాజి ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ప్రజల్లో బలమైన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. స్పీకర్ స్థానం లో వున్న అయ్యన్నపాత్రుడు వైసీపీ పార్టీ వ్యవహారల గురించి మాట్లాడటం సమర్ధనీయం కాదన్నారు. సూపర్ సిక్స్ అందరికీ అందడం లేదని, కోత విధించి అనేక కారణాలు చూపించి వికలాంగుల పెన్షన్లు తీసివేశారని దుయ్యబట్టారు. సూపర్ సిక్స్ అట్టర్ ప్లాప్.. అని మండిపడ్డారు. అసెంబ్లీని దేవాలయంగా భావించిన వ్యక్తి స్వర్గీయ ఎన్టీ రామారావు అన్నారు. అలాంటి వ్యక్తి కడుపున పుట్టి బాలకృష్ణ గతం పూర్తిగా మరచిపోయాడన్నారు. బాలకృష్ణ మానసిక పరిస్థితి బాలేదని సర్టిఫికెట్ తెచ్చుకొని కేసు నుండి విముక్తులు అయ్యార ని వివరించారు. బాలకృష్ణ పద్మ శ్రీ కి కూడా అనర్హుడని పేర్కొన్నారు.. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై అవాకులు చావాకులు పేలితే సహించేది లేదని, నేపాల్ ప్రభుత్వానికి అక్కడి ప్రజలు బుద్ధి చెప్పినట్లే, ఆంధ్రప్రదేశ్లో కూడా ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెబుతారని చిట్టా స్పష్టం చేశారు

# నేడు తీరం దాటె అవకాశం : ప్రఖర్ జైన్

**గుంటూరు మేజర్ న్యూస్ :** వాయువ్య, దానికి ఆనుకుని ఉన్న మధ్య బంగాళాఖాతంలో తీవ్రఅల్పపీడనం కేంద్రీకృతమై ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. ఇది శుక్రవారం రాత్రి దక్షిణ ఒడిశా –ఉత్తరాంధ్ర తీరాలకు ఆనుకుని వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడనున్నట్లు తెలిపారు. నేడు దక్షిణ ఒడిశా – ఉత్తరాంధ్ర తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. దీని ప్రభావంతో రేపు కొన్నిప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తీరం వెంబడి గంటకు 40–60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పొంగిపొర్లే వాగులు, కాలువలు, రోడ్లు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. అత్యవసర సహాయం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 1800 425 0101 సంప్రదించాలన్నారు. మరోవైపు ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహం కొనసాగుతుందన్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటల నాటికి కృష్ణానది వరద ప్రకాశం బ్యారేజి వద్ద 2.39 లక్షల క్యూసెక్కులు, గోదావరి వరద ప్రవాహం భద్రాచలం వద్ద 44.7 అడుగుల నీటిమట్టం, ధవళేశ్వరం వద్ద 5.34 లక్షల క్యూసెక్కులు ఉందని తెలిపారు. వివిధ ప్రాజెక్టుల్లో వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నందున లోతట్టు ప్రాంతప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వరద హెచ్చుతగ్గులను గమనిస్తూ నది పరీవాహక ప్రాంత గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇవాళ, రేపు ఎగువ రాష్ట్రాల్లో కురిసే వర్షపాతం ఆధారంగా రెండు, మూడు రోజుల్లో దాదాపు హెచ్చరిక స్థాయి వరకు వరద చేరే అవకాశం ఉంటుందన్నారు.

శనివారం(27): కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు విజయనగరంలో 58.7మిమీ, శ్రీకాకుళం(జి) ఆమదాలవలసలో 54మిమీ, శ్రీకాకుళంలో 48.7మిమీ, విజయనగరం(జి) నెల్లిమర్లలో 42.7మిమీ, డెంకాడలో 42.7మిమీ, ప్రకాశం(జి) పెద్దారవీడులో 42మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు.

# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆర్ధ్వర్యంలో తహసీల్దార్ కి విజ్ఞాపన పత్రం అందజేత

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రెసిడెంట్ బిషప్ జయ ప్రకాష్**



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల మండలంలోని కమిటీ ద్వారా ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ బిషప్ జయ ప్రకాష్ గంజికుంట ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ మధుబాబు కు విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిషప్ జయప్రకాష్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో పిడుగురాళ్ల మండలం పరిసర ప్రాంతములలో చర్చిలకు సేవ చేస్తున్నటువంటి దైవజనులకు (యన్. ఓ. సి.) నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు మంజూరు చేయాలని తెలియజేశారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి పల్నాడు జిల్లా కమిటీ ద్వారా ప్రెసిడెంట్ గా నేను కొన్ని రోజులు క్రిందట. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు గురించి వివరించి వినతి పత్రం అందజేసి వివరించడం జరిగింది. జిల్లాలోని దైవ సేవకులు అందరి యొక్క సంక్షేమ పథకాలు కొన్ని అవసరతలు అక్కరతలు కీలకమైన విషయాలు కూడా చర్చించటం జరిగింది. వెంటనే స్పందించి తదితర అధికారులకు ఆర్డర్ మంజూరు చేయడం జరిగింది. జిల్లాలోని అన్ని మండలాల తాసిల్దార్ కు తెలియజేస్తూ అదే విధంగా ఇప్పుడు భాగంగా పిడుగురాళ్ల మండలం ప్రభుత్వ. అధికారులు తహసిల్దార్ మధు బాబు కి తెలియజేస్తూ అంతేకాకుండా ప్రభుత్వం ద్వారా మందిర నిర్మాణములకు. రిపేర్లకు ఫండ్స్ కూడా ప్రభుత్వం ద్వారా మాకు రావలసి ఉంటుంది అని. వచ్చేటట్లు మీ సహకారం కూడా అందించాలని. కోరారు. మండల దైవ సేవకుల గురించి మరియు కొన్ని కీలక విషయాలను కూడా చర్చించి. సంబంధిత అధికారుల. డి. ఎం. డబల్యూ. నుండి వచ్చిన ఆర్డర్ కాపీని తహసీల్దారి కి అందజేయడం జరిగింది. ఈ విషయంలో తహసిల్దారు వెంటనే సానుకూలంగా స్పందించి. మీరు కోరిన విధంగా సహకరిస్తానని వాగ్దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా హోనర్బల్ చీఫ్ అడ్వైజర్ రెవ. ఫాదర్. బెల్లంకొండ ఇన్నయ్య జనరల్ సెక్రెటరీ రెవ.జి. ప్రకాష్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. రెవ :కె. మోజెస్. పిడుగురాళ్ల. పి. డి. పి. ఫ్. నాయకులు లీడర్లు. రెవ : యమ్. జాన్ పాల్. రెవ. డేవిడ్ రాజు. పాస్టర్. ప్రకాష్ పాస్టర్ ప్రభుదాస్ తదితర పాస్టర్స్ పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాల పూజా కార్యక్రమంలో పాల్గొన్న నరసింహారావు దంపతులు



**మాచవరం, మేజర్ న్యూస్ :** దసరా ఉత్సవాల్లో భాగంగా ఐదోవ రోజైన శుక్రవారం రోజు న మాచవరం వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వాసవి అమ్మవారు రేణుక దేవిగా, భ్రమరాంబ సమేత చెన్ను మల్లేశ్వరి దేవాలయంలో భ్రమరాంబ దేవి ధనలక్ష్మిగా అలంకరించారు. మాచవరం కనకపరమేశ్వరి దేవాలయంలో వాసవి కళ్యాణమండపం అధ్యక్షులు కుటుంబ సమేతంగా పీటల మీద కూర్చొని, పూజ లో పాల్గొన్నారు .చెన్నాయపాలెం గ్రామంలో కొలువైన జగన్మాత రేణుక మహిషాసుర మర్ధిని అమ్మవారిని శ్రీమహాలక్ష్మీదేవిగా భక్తులుచే ఆలయ పూజారి జానపాటి సీతారామశర్మ పూజలు నిర్వహించి మాట్లాడుతూ జగజ్జననీ అయిన శ్రీమహాలక్ష్మీ రూపంలో ఉన్న రేణుక మహిషాసుర మర్ధిని అమ్మవారిని ఈ రోజున ఎరుపు రంగు చీరలో భక్తులను సాక్షాత్కరిచింది"యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా" అంటే సమస్త జీవుల్లోనూ ఉండే లక్ష్మీ స్వరూపం దుర్గాదేవి.. అని చండీ సప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రుల్లో లక్ష్మీదేవిని పూజిస్తే ఆ తల్లి సర్వమంగళ కారిణిగా ధన, ధాన్య, ధైర్య, విజయ, విద్య, సౌభాగ్య, సంతాన భాగ్యాలను ప్రసాదిస్తుంది. శ్రీ మహాలక్ష్మీదేవిగా దర్శనమిచ్చే రేణుక మహిషాసుర మర్ధిని అమ్మవారికి నైవేద్యంగా పంచభోగాలైన పాయసం, చక్రపొంగలి, లడ్డు, పులిహోర, దద్యోజనాలను నివేదిస్తారు అన్ని ఆలయ పౌరోహితులు జానపాటి సీతారామశర్మ భక్తులకు వివరించారు. వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు చిటిప్రోలు నరసింహారావు భక్తులకు వెంకట్రావు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలు అందజేశారు తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు కమిటీ సభ్యులు అందజేశారు

# డాక్టర్ ఎస్ బాల బ్రహ్మాచారికి ఆయుర్వేద ప్రశంస పత్రంతో సన్మానం



**గుంటూరు, విద్య మేజర్ న్యూస్ :**

గుంటూరులోని ఆర్య సమాజంలో ఆంధ్ర ప్రదేశ్ దేశీయ వైద్య సంఘం, ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కుల బోర్డు ఆధ్వర్యంలో ఘనంగా జరిగా యి. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిగులుగా మెడిసినల్, ఆటోమేటిక్ ప్లాంట్స్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ఆవుల చంద్ర శేఖర్,బోర్డు డీఈవో ప్రదీప్ కుమార్,జిల్లా అటవీ శాఖ అధికారిని హిమ శైలజ పాల్గొని ఆయుర్వేద మూలికల పనిచేసే విధానం మీద అవగాహ న కలిగించారు. చంద్రశేఖర్ ఆయుర్వేద మూలికలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఆయుర్వేద మూలికలతో మోకాళ్ళ నొప్పులు, వెన్నెముక భుజం,లివర్, కిడ్నీ గుండె, చర్మవ్యాధులు, అలెర్జీలు మొండి దీర్ఘకాలిక వ్యాధులకు మంచి పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం. ఆయుర్వేద వైద్యంలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్ ఎస్ బాల బ్రహ్మాచారి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శెట్టి వీర వెంకట సత్యనారాయణ, డాక్టర్ గౌరీష్ బాబు, డాక్టర్ నామాల శ్రీనివాసులు, సీనియర్ ఆయుర్వేద వైద్యులు దేశీయ వైద్య సంఘం కమిటీ మెంబర్లీ. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలగడ్డలో ఉచిత వైద్య శిబిరం



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. రెడ్ల సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రుల సం దర్భంగా లూపిన్ కంపెనీ ఆధ్వర్యంలో గ్రామ మాజీ ఉప సర్పంచ్ వంగ నవీన్ రెడ్డి నిర్వహించారు. అనంతరం ఉచితంగా మందులు అందజేశారు.

# పెత్తనం దారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన ఐలమ్మ

**గుంటూరు, మేజర్ న్యూస్ :**

వీరనారి చిట్యాల ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా గుంటూరు చంద్రమౌళి నగర్ లోని మాజేటి కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , బీసీ వెల్ఫేర్ మంత్రి ఎస్. సవిత , గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తో కలిసి ఐలమ్మ కి ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాచరిక పాలకులు అనుసరించే ప్రజావ్యతిరేక విధానాల పై క్షేత్రస్థాయిలో పోరాడిన వ్యక్తి చిట్యాల ఐలమ్మ అని అన్నారు. భూస్వామి పెత్తందారి వ్యవస్థల మీద ఐలమ్మ చేసిన పోరాటం మహిళా చైతన్యానికి బహుజన వర్గాల ఆత్మగౌరవానికి నిదర్శనమని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని అందరూ స్మరించుకోవాలని స్మరించుకున్న మన్నవ పిలుపునిచ్చారు.



# డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**మాచర్ల మేజర్ న్యూస్ :** సదరన్ ప్రైవేట్ లెక్చరర్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్ పి ఎల్ టి ఓ) అక్టోబర్ 5వ తేదీ ఇంటర్నేషనల్ టీచర్స్ డే, అక్టోబర్ 15వ తేదీ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఈ రెండు సందర్భాలను పురస్కరించుకొని 2025వ సంవత్సరానికి గాను డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ ప్రతిభ పురస్కారాలను ప్రకటించింది. కావున ప్రైవేట్ కాలేజీ,స్కూల్ యజమానులైన డైరెక్టర్స్, సెక్రటరీ & కరెస్పాండెంట్, ఆచార్యులు, అధ్యాపకులు నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఎస్ పి ఎల్ టి ఓ గౌరవ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన అవార్డు గ్రహీతలకు ఈనెల 26వ తారీకు ఆదివారం 2 గంటలు నుండి 7 గంటల మధ్యలో అవార్డుల గ్రహీతలకు సన్మాన కార్యక్రమం గుంటూరులో జరుగుతున్నట్లు ఎస్ పి ఎల్ టి ఓ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పయర్ల. నాగయ్య తెలియజేశారు. తేదీ అక్టోబర్ 15వ తారీకు లోపు దరఖాస్తులను తప్పించవలసిందిగా వారు కోరారు. ఇతర వివరాల కోసం 9949929674 మరియు 7989088274 నంబర్లను సంప్రదించగలరు.

# ధనలక్ష్మి దేవి గా అమ్మవారు



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదవ రోజు శుక్రవారం అమ్మవారిని విశేషం గా అలంకరించారు. శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం (శివాలయం) లో శ్రీ బాల త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ సోమేశ్వరస్వామి దేవస్థానం లో అర్చకులు వడ్లమూడి చంద్రశేఖర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ధనలక్ష్మి దేవి గా అలంకరించారు. అమ్మ వారికి విశేష పూజలు నిర్వహించారు. తదనంతరం పెదనందిపాడు భజన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వాసవి కన్యక పరమేశ్వరి దేవస్థానం లో అమ్మవారిని అర్చకులు బట్టు స్వామి పట్టాభి, రమణ లు అమ్మవారిని ధనలక్ష్మి దేవి గా అలంకరించారు. అమ్మవారికి విశేష పూజలు చేశారు. భక్తులు అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# చిలువూరు గ్రామంలో పొలంబడి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని చిలువూరు గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్. విజయ బాబు మాట్లాడుతూ వరి పంట.లో ఆకు చుట్టు పురుగు ఆశించిందని, వాతావరణం వల్ల అగ్గి తెగులు ఏర్పడే అవకాశం. ఉన్నందున రైతులు ట్రై సైక్లోజో ల్ 80 గ్రాములు లేదా ఏడి పినోపాస్ మందు 150 మిల్లీలీటర్లు ఒక ఎకరానికి పిచికారి చేసి నివారించుకోవచ్చు. నని తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి ప్రజ్ఞ బాబు, వి.ఏ. ఏ. బాలచంద్ర శేఖర్, విహెచ్ఎ ప్రశాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా నది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :**

కృష్ణా నది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా కోరారు. కొల్లిపర మండలం బొమ్మువానిపాలెం, అన్నవరంపాలెం లంక గ్రామాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సందర్శించారు. లంక గ్రామాల ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. కృష్ణా నది వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నదిని దాటుటకు ప్రయత్నించాదని విజ్ఞప్తి చేశారు. దాదాపు 4 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుందని తెలిపారు. నదిలో ఈతకు వెళ్ళడం, దుస్తులు ఉతకడానికి వెళ్ళడం వంటి పనులు చేయరాదని సూచించారు. అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలు పాటించాలని అన్నారు. పంటల పరిస్థిని అడిగి తెలుసుకున్నారు. వర్షాలు, వరదల వలన నీటి నిలువ ఉండకుండా చూడాలని, పారిశుధ్యం పాటించాలని పేర్కొన్నారు. వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అవసరం మేరకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సిన్హా, ఇన్ ఛార్జ్ తహసిల్దార్ గోపాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శుభ్రతను పాటించకపోతే కఠిన చర్యలు : మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి ఏసుబాబు



**తెనాలి, మేజర్ న్యూస్ :** హోటల్స్ నిర్వహకులు, తినుబండారాలు అమ్మేవారు ఆహార పదార్థాలు తయారు చేసే ప్రాంతాలలో, విక్రయించే ప్రాంతాలలో పరిశుభ్రతను పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు హెచ్చరించారు. పురపాలక సంఘంలోని నాలుగోవ పారిశుద్ధ డివిజన్ కు విచ్చేసిన ఆయన పారిశుధ్య కార్మికుల హాజరు పట్టినీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుధ్య కార్మికులు విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే ఊరుకోమని హెచ్చరించారు. అనంతరం గంగానమ్మపేట, భవనం వారి వీధి ఆయా ప్రాంతాలలో పర్యటించి హోటల్స్, తినుబండారాలు అమ్మే దుకాణాలను పరిశీలించిన ఆయన ఆయా ప్రాంతాల్లో అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి నిర్వాహకులను హెచ్చరించారు. ఆయా ప్రాంతాలలో సీజన్ వ్యాధులు ప్రబలుతున్నందున పరిశుభ్రత తప్పక పాటించాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హోటల్ యజమానులకు సూచించారు. గోపాలరెడ్డి రోడ్ లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి తగు సూచన చేశారు. సందర్భంగా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాబా యేసు బాబు మాట్లాడుతూ ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. హోటల్స్ యజమానులు, తినుబండాలు అమ్మే విక్రయదారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని హెచ్చరించినట్లు చెప్పారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, వీలైనంతవరకు బయట ఆహార పదార్థాలు తినకుండా ఉండాలని కోరారు. జ్వరం, జలుబు తలనొప్పి, వీరేచనాలు వంటి లక్షణాలు ఉన్నట్లయితే దగ్గరలోని అర్బన్ హెల్త్ సెంటర్లకు గానీ, ప్రభుత్వ వైద్యశాల కానీ వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు ఏ అనుపమ, తిరుమల శెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరా వాటర్ ట్యాంకులను ఆకస్మిక తనిఖీ చేసిన కేంద్ర మంత్రి పెమ్మసాని

**గుంటూరు మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని తక్కెల్లపాడు వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్, స్తంభాలగరువులోని వాటర్ ట్యాంక్ లను కలెక్టర్ అన్సారియా గారితో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఫిల్టరేషన్ ప్లాంట్లో నీటిని శుద్ధి చేస్తున్న ప్రక్రియను పెమ్మసాని గారు అడిగి తెలుసుకున్నారు. అలాగే ట్రీట్మెంట్ ప్రక్రియకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ట్రీట్మెంట్ బెడ్ పరిశీలన యంత్ర పరికరాలతో పనిచేసే విధానాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం స్తంభాల గరువులోని వాటర్ ట్యాంక్ పై వరకు అధికారులతో కలిసి వెళ్లి పరిశీలించారు. పాత వాటర్ ట్యాంకు పై మూత లేకపోవడం వంటి సమస్యలను పెమ్మసాని గారు పరిశీలించి అధికారులను వివరణ అడిగారు. అలాగే ఇటీవల నిర్మించిన వాటర్ ట్యాంకు గల ఇనుప మెష్ లను మరమ్మతులు చేయించి పక్షులు వెళ్లకుండా, పడిచనిపోకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అలాగే అవసరమైన మరమ్మతులను తక్షణ చర్యలు కింద చేపట్టి ఎలాంటి ఇబ్బందు లేకుండా చేస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లిఅనంతరం ప్రజారోగ్య సమస్యలపై కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశాన్ని కలెక్టర్ శ్రీమతి తమిం అన్సరియా గారితో కలిసి పెమ్మసాని గారు నిర్వహించారు. పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు చుట్టు పక్కల ప్రాంతాల్లో 11 లక్షలు జనాభా వున్నారు. భారీ వర్షాల కారణంగా డయేరియా సమస్య ఏర్పడింది. డయేరియా రావడానికి ఎన్నో కారణాలు ఉంటాయి గుంటూరు ఛానల్ ద్వారా అలాగే పైప్ లైన్ ద్వారా గుంటూరు పార్లమెంట్ ప్రజలకు నీటి సరఫరా జరుగుతుంది . పైప్ లైన్ సరఫరాలో డ్రైనేజ్ వాటర్ లీక్ అవ్వడం సమస్య గాని గుంటూరు ఛానల్ ద్వారా కలుషితం జరగటం వలన సమస్య వచ్చే అవకాశం ఉంది స్థానికంగా ఉన్నటువంటి ట్రీట్మెంట్ ప్లాంట్లను, అలాగే వాటర్ ట్యాంకులను పరిశీలించాము. నగరంలో 167 శాంపిల్ సేకరిస్తే అందులో 21 శాంపిల్స్ కలుషితమైనట్లు తెలిసింది రూ. 15 కోట్ల తో రీజర్వాయర్ లు అధినికరణ చేపడతాం రిజర్వాయర్ దగ్గర సీసీ టీవీ లు ఏర్పాటు చేసి అక్కడ పని చేసే వారిని పర్యవేక్షించాలి. కొన్నిచోట్ల పానీపూరి బళ్ళు దగ్గర ప్రాంతాల్లో సమస్య ఉందని అధికారులు చెబుతున్నారు. వాటర్ ట్యాంకులకు పైన మూతలు లేనిచోట్ల ఈ సమస్య ఎక్కువగా ఉంది. అలాంటి వారందరిని ఒక చోటకి తీసుకువచ్చి ఈ నీటి శుభ్రత ప్రజలకు శుద్ధమైన నీటి సరఫరా వంటి అంశాలపై ఒక కమిటీగా ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నాము. జిజిహెచ్ లో కూడా ఇలాగే హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ పెట్టి మార్పు తీసుకువచ్చాము కంటామినేషన్ జరగకుండా రాపిడ్ కమిటీ టీంను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేలాగా చర్యలు తీసుకుంటాము. ప్రస్తుతానికి ధైర్య కేసులు ఏమి పెద్దగా లేవు చాలా వరకు తగ్గిపోయాయి ఎలాంటి ప్రాణాపాయం లేదు. పానీపూరి బళ్ళను, చిన్న చిన్న వ్యాపారులను మూసివేయాల్సిన అవసరం లేదు . శుద్ధమైన నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశాము. డ్రైన్ సిస్టం, పాత వాటర్ ట్యాంకులు వంటివిని 50 ఏళ్లుగా నడుస్తున్న ఈ సిస్టంను కంట్రోల్ చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నీటి సరఫరాల ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటాము. సమావేశంలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) , జాయింట్ కలెక్టర్ అసుతోష్ శ్రీవాత్సవ , జనసేన గుంటూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు , జి.ఎం.సి కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.





## ఘనంగా దసరా నవరాత్రి ఉత్సవాలు

**– మహాలక్ష్మి అవతారంలో పోలేరమ్మ అమ్మవారు**



**యడ్లపాడు,మేజర్ న్యూస్ :** మండలంలోని బోయపాలెం గ్రామంలో అమ్మవారి ఆలయాలలో దసరా పండుగ సందర్భంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఐదవరోజైన శుక్రవారం ప్రసిద్ధి గాంచిన శ్రీ పార్వతీ దేవి ఆలయంలో పార్వతీ దేవి అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గ్రామంలోని పోలేరమ్మ అమ్మాయి దేవస్థానంలో పోలేరమ్మ అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆయా కార్యక్రమాలను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బద్దుల చినవీరయ్య,ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త బద్దుల చిన్న బ్రహ్మయ్య,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## డీఎస్సీ ద్వారా ఉద్యోగ కల్పన చారిత్రిక ఘటన

**– వేలాది కుటుంబాల్లో వెలుగు రేఖలు**
**– టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్**

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయటం చారిత్రక ఘట్టమని అంతేకాక ఇది సువర్ణ అక్షరాలతో లెక్కించదగిన ఘటనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈ డీఎస్సీ నిర్వహణకు బాటలు వేసిన ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఈ ఘనత దక్కుతుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి ప్రతి సంవత్సరం మెగాడీఈసీని నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ లు ప్రకటించడం శుభ పరిణామం అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు.

మొత్తం 15,941 మంది అభ్యర్థులు టీచర్లుగా ఎంపికై నియామక పత్రాలు స్వీకరించారని తెలిపారు. నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారని ఇది కూటమి ప్రభుత్వానికే చెల్లుతుంది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారం చేపట్టిన తొలిరోజే మొదటి సంతకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిఎస్సీపై చేశారని గుర్తు చేశారు. 1994 నుంచి 2025 వరకు 14 డీఎస్సీలు నిర్వహించి 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు కె దక్కుతుందన్నారు.

విజేతలకు నియామక పత్రాలు అందజేయడం ద్వారా రాష్ట్ర విద్యా వ్యవస్థలో కొత్త ఉత్సాహం ఉరకలు వేస్తుంద న్నారు. ఆంధ్ర రాష్ట్రం అంతా గురువారం జరుపుకున్న డీఎస్సీ అభ్యర్థుల పండుగ అని తెలిపారు. ఈ ఉద్యోగాల రాకతో వేలాది కుటుంబాల్లో హర్షాతిరేకాలు నిండాయి అన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

పి.బాలు
బ్యూరో ఇంఛార్జ్
సెల్: 9440747307


# వీధి వ్యాపారులకు లోక్ కళ్యాణ్ మేళా

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ బి ఐ ఆర్ఎం పి. రవికుమార్**



**నరసరావు పేట మేజర్ న్యూస్ :**

నరసరావు పేట మెప్మా మరియు నరసరావు పేట మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో పీఎం స్వానిధి 2.0 లోక్ కళ్యాణ్ మేళా నిర్వహించారు. నరసరావు పేట మున్సిపాలిటీలో ఉన్న వీధి వ్యాపారస్తులకు ఎటువంటి హామీలు అవసరం లేకుండా రుణాలు అందిస్తారు. ఈ కార్యక్రమంలో భారతీయ స్టేట్ బ్యాంక్ నరసరావు పేట రీజనల్ మేనేజర్ పి రవి కుమార్, ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ, మొదటి విడతగా 1000 మందికి ఋణములు అందిస్తామన్నారు. చిరు వ్యాపారుల కోసం ఋణములు మాత్రమే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఎడ్యుకేషన్ లోన్స్, బిజినెస్ లోన్స్, మరియు ఎస్బిఐ ఆశ్రయ పథకం క్రింద ఇన్కమ్ టాక్స్ రిటర్న్స్ అవసరం లేకుండా సబ్సిడీ పై హౌసింగ్ లోన్స్ ఇస్తున్నామని చెప్పారు. మున్సిపల్ కమీషనర్ జస్వంత రావు మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని మరియు సకాలంలో తిరిగి చెల్లించిన వారికి కలిగే లాభాలను వివరించారు.



మురళి మాట్లాడుతూ పేదరిక నిర్మూలన మరియు ఉపాధికి సంబంధించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యక్ర మం ఉల్లాస్ లో భాగంగా వయోజనవిద్య కు సంబంధించిన పుస్తకాలను ఆవిష్కరించి సభికులకు అందించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది చిరు వ్యాపారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బందితో పాటు, ఎస్బిఐ ఆర్ బి చీఫ్ మేనేజర్ బాలాజీ,మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్, మరియు ప్రకాష్ నగర్ బ్రాంచ్ మేనేజర్ మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ఆవాహన కల్పించాలి : కలెక్టర్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తు సేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వస్తు సేవల పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాల పై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ దసరా నుండి దీపావళి వరకూ ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ నెల 22 నుండి అమలులోకి వచ్చిన జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు దసరా నుండి దీపావళి వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందులో వివిధ శాఖలకు సంబంధించి క్షేత్ర స్థాయి వరకూ ఈ కార్యక్రమాన్ని తీసుకువెళ్ళి విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిఎస్టి 2.0 వలన ప్రజలకు లబ్ది చేకూరుతున్న నేపథ్యంలో దీపావళి ముందు రోజు అక్టోబరు 19వ తేదీ వరకూ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో వివిధ అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. సామాన్య ప్రజలకు గృహ, నిత్యావసర వస్తువులు, ఆహారం, మందులు, విద్యా, స్టేషనరీ, బట్టలు, క్రీడా వస్తువులు, మహిళలు, పిల్లలు, రవాణా అంశాలకు సంబంధించి జిఎస్టి తగ్గింపు వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. సెప్టెంబరు 30 నుండి అక్టోబరు 6 వరకూ వ్యవసాయం మరియు ఇతర వృత్తులలో ఉన్నవారు – వ్యవసాయ, ఉద్యానవన, ఉపాధిహామీ కూలీలు, మత్స్యకారులు, ఆక్వా రైతులు, ట్రేడింగ్ ఎంఎస్ఎంఇలు, నేత, హస్త కళాకారులు, పేపరు – ప్యాకేజింగ్, సెలూన్లు, స్పా, యోగా కేంద్రాలు, జిమ్, టైక్స్ టైల్స్ రంగాల్లో పనిచేసే వారికి, అక్టోబరు 7నుండి 13 వరకు మానవ వనరుల అభివృద్ధి, డిజిటల్ సాంకేతికకు సంబంధించిన విద్య, జీవితబీమా, ఆరోగ్య బీమా, ఎలక్ట్రానిక్స్, ఎంట్రప్రెన్యూర్ షిప్పు, ఇ–కామర్స్ అండ్ గిగ్ ఎకానమీ కి సంబంధించిన అవగాహన కార్యక్రమాలు, అక్టోబరు 14 నుండి 18 వరకూ వికాస్ విస్వాస్ – నమ్మకమైన అభివృద్ధికి సంబంధించి బిల్డింగ్డె వలపర్స్, కనస్ట్రక్షన్ మెటీరియల్, టూరిజం – హాస్పిటాలిటీ, టాన్సుపోర్టు, లాజిస్టిక్స్, బొమ్మలు, స్పోర్ట్సు గూడ్స్, రెన్యువల్ ఎనర్జీ, ఆటోమొబైల్, మాన్యూఫ్యాక్చరింగ్ రంగాల్లో కలిగే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించడం జరగుతుందన్నారు. జిల్లా స్థాయిలో జెసి నోడల్ అధికారిగా, సంబంధిత శాఖల జిల్లా అధికారి వారి శాఖ జిఎస్టి చాంపియన్ గాను, అసెంబ్లీ నియోజవర్గ స్థాయిలో ప్రత్యేక అధికారి, మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్, గ్రామ వార్డు సచివాలయాల స్థాయిలో పంచాయితీ, వార్డు అడ్మిన్ కార్యదర్శి జిఎస్టి చాంపియన్ గా ఉంటారని తెలిపారు.

కార్యక్రమాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయా లని అన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగర పాలక కమి షనర్ పులి శ్రీనివాసులు, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్. ఎస్. కె. ఖాజా వలి, జి. ఎస్. టి జాయింట్ కమిషనర్ గీతా మాధురి, సహాయ కమిషనర్ ఆర్. అనసూయ, జిల్లా పంచాయతీ అధికారి బి. వి. నాగ సాయి కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక, జిల్లా వ్యవసాయ అధికారి ఏ. నాగేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు పర్యవేక్షణ చేపట్టండి : మంత్రి పెమ్మసాని



**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు మంచినీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించడంతోపాటు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణ అభివృద్ధి , కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ , జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులతో కలిసి నగరపాలక సంస్థ పరిధిలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ఇటీవల కొన్ని ప్రాంతాల్లో డయేరియా కేసులు నమోదైనప్పుడు జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పూర్తి స్థాయిలో నియంత్రణ చర్యలు చేపట్టినందుకు జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. డయేరియా కేసులు నమోదవుతున్న ప్రాంతాలను ఖచ్చితంగా గుర్తించడంతోపాటు అక్కడ అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు, నియంత్రణ చర్యలు తీసుకోవడం, పూర్తిస్థాయిలో బాధితులకు వైద్యసహాయం అందించటం ద్వారా సకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టడం సాధ్యమైందన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా చాలా మంది ఇప్పటికే కోలుకోవడంతో పాటు చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉందని, కేసుల నమోదు తగ్గుముఖం పట్టిందన్నారు. భారీ వర్షాలు, తదితర కారణాలవల్ల నగరంలో డయేరియా వ్యాధి సోకినట్లు తెలిసిందన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో దాదాపు 11 లక్షల వరకు జనాభా వుంటున్నారని వీరికి సరఫరా చేస్తున్న తాగునీటి పై పర్యవేక్షణ ఉండాలన్నారు. కృష్ణానది నుంచి వచ్చే త్రాగునీటిని శుద్ధి చేయడంతో పాటు స్థానిక రిజర్వాయర్ల ద్వారా సరఫరాను, పైప్ లైన్ ద్వారా ఇళ్ళకు పంపిణీ చేసే ప్రక్రియను నిరంతరం అధికారుల తనిఖీ ద్వారా, వీడియో సర్వే లెన్స్ ద్వారా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రిజర్వాయర్లు, ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్దేశిత సమయంలో శుభ్రపరచడంతో పాటు తదుపరి శుభ్రపరిచే తేదీలను ప్రదర్శించాలన్నారు. నగరంలో ఆహారాన్ని విక్రయించే దుకాణాలపై, ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల పై. తరచూ తనిఖీలు నిర్వహిస్తూ నిర్దేశిత నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

సీజనల్ వ్యాధులు నమోదు అయినప్పుడు చర్యలు తీసుకునే కంటే, వ్యాధులు రాకుండానే ముందస్తు జాగ్రత్త చర్యలను అధికారులు బాధ్యతగా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా నియంత్రణకు చేపట్టిన చర్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా కేసులు ఎక్కువగా నమోదైన ప్రాంతాలను సమస్యాత్మక ప్రాంతాలుగా గుర్తించి మున్సిపల్, వైద్యశాఖ అధికారుల సమన్వయంతో జిల్లాస్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి నివారణ చర్యలను ప్రణాళిక ప్రకారం పటిష్టంగా అమలు చేయడం జరిగిందన్నారు. బాధితులను గుంటూరు సమగ్ర ఆస్పత్రిలోనూ స్థానికంగా ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్యునిపుణుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలను అందించడం జరిగిందన్నారు. హై రిస్క్ ప్రాంతాల్లో త్రాగునీటికి పూర్తి స్థాయిలో పరీక్ష నిర్వహించడంతోపాటు సురక్షితమైన త్రాగునీటిని ట్యాంకుల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు. ప్రైవేట్ ఆర్వో ప్లాంట్లను తనిఖీ చేసి నాణ్యత ప్రమాణాలు లేని 21 ప్లాంట్లను మూసి వేయడం జరిగిందన్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారం ద్వారా ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలను, పానీ పూరి కేంద్రాలను తనిఖీ చేసి అనారోగ్య వాతావరణం లో ఉన్న వాటిని మూసి వేయడం జరిగిందన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలందరూ నీటిని మరగకాచి త్రాగాలని, బయట ఆహారాన్ని తినకుండా ఇంటిలోని తాజాగా ఆహారాన్ని సిద్ధం చేసుకుని వేడిగా తినాలని, చేతులు శుభ్రం చేసుకోవాలని , మరుగుదొడ్లు, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన అయ్యేలా విస్తృతస్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. నగరంలో ప్రస్తుతం పరిస్థితులు సాధారణంగా ఉన్నాయని, మున్సిపల్ వైద్యశాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సీజనల్ వ్యాధులు నియంత్రణకు కృషి చేస్తుందన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో ప్రజలకు పూర్తిస్థాయిలో రక్షిత తాగునీటిని సరఫరా చేస్తున్నామని, పైపులైన్లు ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. రిజర్వాయర్ల క్లీనింగ్ తో పాటు, పైపులైను మరమ్మత్తు పనులను చేపడుతున్నామన్నారు. సీజనల్ వ్యాధులనుంచి రక్షణ పొందటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమం నిర్వహించడంతోపాటు, సమస్యాత్మక ప్రాంతాల్లో ఆరోగ్య కిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ, మున్సిపల్ శాఖ, అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.